క్లుప్తంగా

మహాసభలను జయప్రదం చేయాలి



నిజామాబాద్‌అర్బన్: నగరంలో ఈనెల 8న నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ జిల్లా 23వ మహాసభలను విజయవంతం చేయాలని నగర కార్యదర్శి మహేష్ అన్నారు. నగరంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాసభల్లో గత రెండు సంవత్సరాల కాలంలో చేసిన ఉద్యమాన్ని సమీక్షించుకొని, భవిష్యత్‌లో విద్యారంగ సమస్యల పరిష్కారానికి చేయాల్సిన కృషి, కార్యాచరణ చర్చించనున్నట్లు తెలిపారు. నాయకులు గణేష్, అన్వేష్, కార్తీక్, అభిలాష్, ఆకాష్ పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల ప్రదానం

నిజామాబాద్‌రూరల్: నగరంలోని గంగాస్థాన్ ఫేస్–1, 2లో మాధవ స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల పలువురు మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చారు. ఈక్రమంలో మహిళలకు శుక్రవారం ఎంపీ అర్వింద్ ధర్మపురి శిక్షణ సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం సమితి ప్రతినిధులు ఎంపీని సన్మానించారు. అంతకుముందు కోదండరామ స్వామి పుస్తకావిష్కరణ చేశారు. సమితి సభ్యులు , మహిళలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



నిజామాబాద్ సిటీ: నగరంలోని నీలకంటేశ్వర్ ఆలయం ఎదుట శుక్రవారం సత్యసాయి సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను శుక్రవారం ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కన్వీనర్ భాస్కర్, పీఆర్‌వో గంగాధర్,సభ్యులు పుష్ప, విఠల్, సుదర్శన్,సంతోష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

గోమాతకు ప్రత్యేక పూజలు



సుభాష్‌నగర్: నగరంలోని లలితాంబ ఆలయంలోగల గోశాలలో శుక్రవారం దుర్గా మహిళా మండలి అధ్యక్షురాలు ముడుపు స్వప్న ఆధ్వర్యంలో గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి ధాత్రిక రమేష్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర్భంగా రమేష్‌తోపాటు వీహెచ్‌పీ నగర కార్యదర్శి రాంప్రసాద్ చటర్జీని మహిళా మండలి సభ్యులు సన్మానించారు. చంద్రకళ, కొట్టూరు లక్ష్మీ, సుప్రియ, ఝాన్సీ రాణి, పుట్ట శివాలక్ష్మీ, కళావతి, లావణ్య, విజయ, రాజ్ సులోచన, లక్ష్మీ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నిజామాబాద్ రూరల్: మండలంలోని ఎంపీపీ అనుష ప్రేమ్‌దాస్ నాయక్ మామ తారాచంద్ శుక్రవారం తెల్లవారు జామున స్వర్గస్తులయ్యారు. దీంతో బాధిత కుటుంబాన్ని నిజామాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



నిజామాబాద్‌రూరల్: మండలంలోని గంగాస్థాన్ ఫేస్–1,2 , ముబారక్‌నగర్, కాలూరు, ఖానాపూర్, తిర్మన్‌పల్లి, పాల్దా గ్రామాల నుంచి దాదాపు వంద మంది బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి జామబాద్ పార్లమెంట్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. బాగిర్థి బాగారెడ్డి, కొర్వ లలిత, గంగాధర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.






నగరంలో జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ట్రెయినీ కలెక్టర్ కిరణ్మయి, అధికారిణులు.. పూలమాలవేస్తున్న ఎంపీ అర్వింద్, బీజేపీ నాయకులు.. నివాళులు అర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు.. అన్‌ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి



గడ్కోల్‌లో..



మాల మహానాడు ఆధ్వర్యంలో..

సాక్షి నెట్‌వర్క్,నిజామాబాద్: నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయవేత్త, దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రాం జయంతిని ఘనంగా నిర్వహించారు.ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాలతోపాటు నగరంలోని జగ్జీవన్‌రాం విగ్రహాలు, చిత్రపటాలకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల నేతలు పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జగ్జీవన్‌రాం నిరంతరం పాటుపడ్డారని కొనియాడారు. మెండోరా మండలం సోన్‌పేట్ గ్రామంలో మాదిగ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహన్ని సంఘ సభ్యులు ఆవిష్కరించారు. నగరంలోని రైల్వే కమాన్ వద్ద గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎంపీ అర్వింద్, బీజేపీ నాయకులు, జిల్లా అధికారులు పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు.

నగరంలోని కాంగ్రెస్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ.. రేపు తుక్కుగుడలో నిర్వహించే పార్టీ సభకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు. ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో శాఖ అధికారి రవికుమార్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



తెయూలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు



సీపీఐ ఆధ్వర్యంలో..



నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో..



జిల్లా కోర్టు ఆవరణలో..



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..



నగరంలోని టీడీపీ కార్యాలయంలో..



ధర్పల్లి మండల కేంద్రంలో..



పడకల్ గ్రామంలో..



ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..



జిల్లా ఇంటర్ విద్యాశాఖ కార్యాలయంలో..



ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో..

డీజిల్ వాడకంలో అవకతవకలు

- మున్సిపల్‌లోని శానిటేషన్ అధికారుల లీలలు..
- పట్టించుకోని ఉన్నతాధికారులు



నిజామాబాద్‌నాగారం: నగరంలో శానిటేషన్ విభాగంలో వాహనాలకు డీజిల్ వాడకంలో అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ వాహనాలకు సరిపడ డీజిల్ ఇవ్వాల్సి ఉండగా, తక్కువ పోయించడంతో మళ్లీ కథ మొదటికి వచ్చింది. నగరంలోని ఆయా జోన్‌ల పరిధిలో ఉండే అధికారులు ఇష్టారాజ్యాంగా వ్యవహారించడంతోనే డీజిల్ లెక్కలు తారుమారు అవుతున్నాయని పలువురు సిబ్బంది ఆరోపిస్తున్నారు.

బిల్లులు రాక..

డీజిల్ బిల్లుల చెల్లింపుల కోసం రూ. 60లక్షల చెక్ ఇస్తే, అది పాస్ కాలేదు. దీంతో ఇన్‌చార్జి ఎంహెచ్‌వో ఆయా జోన్‌ల పరిధిలో ఉన్న శానిటేషన్ అధికారులే వాహనాల్లో డీజిల్ పోయించాలని ఆదేశాలు ఇచ్చారు. మళ్లీ బిల్లులు ఇస్తామని చెప్పారు. ఇదే ఆసరా చేసుకోని కొంతమంది శానిటేషన్ అధికారులు వాహనాల్లో ఇష్టారాజ్యాంగా డీజిల్ పోయించి మమా అనిపించేశారు. నగరంలో ఆరు జోన్ కార్యాలయాలున్నాయి. ఆయా జోన్‌ల పరిధిలో 120 కిపైగా వాహనాలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం టాటా మినీ వాహనంలో ఒక్కోదానికి 5లీటర్ల డీజిల్ పోయాల్సి ఉండగా, కేవలం 3లీటర్లు, ట్రాక్టర్‌లకు 7లీ. పోయాల్సి ఉండగా 5లీ. పోయించారు. టిప్పర్లకు 8లీ. పోయాల్సి ఉండగా 6లీ. పోయించారు. దీంతో రెండు లీటర్ల చొప్పున డీజిల్ కట్ చేశారని డ్రైవర్లు ఇటీవల ఆందోళన చేసిన విషయం తెలిసిందే. కేవలం నాలుగు రోజుల్లో సుమారుగా రూ. 1లక్ష వరకు డీజిల్ పేరిట నొక్కేశారని ఆరోపిస్తున్నారు. గతంలో నేరుగా పెట్రోల్ బంక్‌లో డీజిల్ పోయించినా అక్రమాలకు పాల్పడడంతో గతంలో ఇన్‌చార్జి కమిషనర్ చిత్రామిశ్రా విచారణ చేయిస్తే ఒక్క నెలలో రూ. 10లక్షల వరకు ఆదా అయ్యింది. దీనిని బట్టి చూస్తే డీజిల్ వాడకంలో శానిటేషన్ జోన్‌స్థాయి అధికారులు ఏ విధంగా చేతివాటం ప్రదర్శిస్తున్నారో ఇట్టే అర్థం అవుతుంది.

కమిషనర్ ఆదేశాలు..

డీజిల్ వాడకం ఇష్టారాజ్యాంగా జరుగుతుందని గమనించిన మున్సిపల్ కమిషనర్ మకరందు డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్‌ను పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. డీజిల్‌వాడకం ఏ విధంగా జరుగుతుందో,ప్రతినిత్యం వాహనాల్లో ఎన్ని లీటర్ల డీజిల్ వాడుతున్నారో పరిశీలన చేస్తున్నారు. డీజిల్ వాడకంపై ప్రత్యేక నిఘా పెట్టి మరీ ఎప్పటికప్పుడు నివేదికను ఇవ్వనున్నట్లు సమాచారం. ఇప్పటికైనా డీజిల్ వాడకంలో జరిగిన అక్రమాలు బయటకు వస్తాయో రావో వేచి చూడాలి మరీ!

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

డిచ్‌పల్లి: మండలంలో పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏడీఈ శ్రీనివాస్, ఏఈ సాయిలు ఒక ప్రకటనలో తెలిపారు. డిచ్‌పల్లి, దూస్‌గాం, రాంపూర్, మిట్టాపల్లి, కమలాపూర్, గ్రామాల్లోని 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాల్లో మెయింటెనెన్స్ కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు, రైతులు సహకరించాలని ఏడీఈ, ఏఈ కోరారు.

ఇందల్వాయి: డిచ్‌పల్లి సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గన్నారం, తిర్మన్‌పల్లి, సిర్నాపల్లి సబ్ స్టేషన్‌ల పరిదిధిలోని గ్రామాల్లో ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

బూత్‌స్థాయి అధికారులకు శిక్షణ

నిజామాబాద్‌నాగారం: నగరంలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి బూత్‌స్థాయి అధికారులకు, ఇతర సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మకరందు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.00గంటల మధ్యాహ్నం 1గంటల వరకు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చారు. బూత్‌స్థాయి అధికారులతో పాటు ఇతరకు కూడా శిక్షణ ఇవ్వనున్నారు.

సమాచారం..

బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

సిరికొండ: మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు నారవోయిన శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్ వస్తున్నట్లు తెలిపారు. మండలంలోని పార్టీ శ్రేణులు సమావేశానికి తరలి రావాలని ఆయన కోరారు. ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో సాయంత్రం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

19న అవిశ్వాసంపై బల పరీక్ష

ఇందల్వాయి: నల్లవెల్లి సొసైటీ చైర్మన్ సంబరి మోహన్‌పై ఇటీవల 9మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానాన్ని డీసీవోకి అందించారు. దీంతో అవిశ్వాస తీర్మానానికి ఈ నెల 19న బల పరీక్ష పెట్టనున్నట్లు డీసీవో శ్రీనివాస రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 19న ఉదయం 11 గంటలకు సహకార సంఘం పాలకవర్గ సభ్యులు నల్లవెల్లిలోని సంఘ కార్యాలయంలో హాజరు కావాలని ఆయన తెలిపారు.

పన్నుపై 5శాతం మినహాయింపు

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 30లోపు ఆస్తి పన్ను చెల్లింపులు చేస్తున్నవారికి పన్నుపై 5శాతం మినహాయింపు ఉంటుందని మున్సిపల్ కమిషనర్ మంద మకరందు ఒక ప్రకటనలో తెలిపారు. 2024–2025 ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్ను చెల్లించిన వారికి మాత్రమే ఈ అవకాశం ఉంటుందన్నారు. నగర ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యాలయంలో చెల్లింపులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేశామన్నారు.

జిల్లా బాలసాహిత్య వేదిక ఏర్పాటు



సమావేశంలో మాట్లాడుతున్న కవులు

నిజామాబాద్ సిటీ: చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇందూరు జిల్లా బాల సాహిత్య వేదిక ఏర్పాటైంది. నగరంలోని సీతారాంనగర్ కాలనీలోగల 'కాసర్ల గ్రంథాలయం'లో శుక్రవారం జిల్లాస్థాయి బాలసాహితీవేత్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్రసాహిత్య అకాడమి బాలసాహిత్య అవార్డు గ్రహీత, ప్రముఖ సాహితీవేత్త డా. పత్తిపాక మోహన్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా బాలల్లో సృజనశీలత పెంపొందించడానికి ఇందూరు జిల్లా బాల సాహిత్య వేదిక ఏర్పాటు కావడం ఒక చారిత్రక అవసరమన్నారు. కొత్తగా ఏర్పడిన ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. వేదిక అధ్యక్షుడు కాసర్ల నరేశ్ రావు, అమర్‌నాథ్, గణపతి అశోకశర్మ, గిరిధర్ పాల్గొని, మాట్లారు.

నూతన కార్యవర్గం...

ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక అధ్యక్షుడిగా కాసర్ల నరేశ్ రావు, ప్రధాన కార్యదర్శి దేశ్ముఖ్ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా దారం గంగాధర్, గంట్యాల ప్రసాద్, వసంతాలక్ష్మణ్, మహిళా ప్రధాన కార్యదర్శిగా శారద, కోశాధికారిగా చింతల శ్రీనివాస్ గుప్తా, కార్యనిర్వాహక కార్యదర్శిగా శ్రీమన్నారాణ చార్య, కార్యదర్శులుగా సుంకరి గంగాధర్, మాదస్త ప్రణవి, కార్యవర్గ సభ్యులుగా కైరంకొండ బాబు, శ్రీదేవి, వారె దస్తగిరి, నీలవేణి, కందకుర్తి ఆనంద్, ఇందిర ఎన్నికయ్యారు. సలహాదారులుగా వీఆర్ శర్మ, గరిపెల్లి అశోక్, అమృతలత, తల్లావజల మహేశ్ బాబు వ్యవహరించనున్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	70,900	వెండి (కిలో)	82,000
22 క్యారెట్స్	65,397		– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	30	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
జీరకాయ	30	50	దోసకాయ	15	30
దొండకాయ	20	40	ఆలుగడ్డ	16	30
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	30	50
వంకాయ	40	60	బీట్‌రూట్	20	40
పాలకూర	15	30	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు) – 10.25, 1.30, 4.35, 7.40, 10.45
స్క్రీన్-2	టిల్లు స్క్వేర్ (తెలుగు) – 10.45, 1.40, 4.40, 10.30, గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (తెలుగు) 7.45
స్క్రీన్-3	భరత నాట్యం (తెలుగు) – 1.40, టిల్లు స్క్వేర్ (తెలుగు) – 7.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు) – 11.45, 3.10, 6.35, 10.00
స్క్రీన్-2	గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3డీ–తెలుగు) – 11.20, 2.00, గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3డీ–ఇంగ్లీష్) – 4.40, 7.20, 10.00
స్క్రీన్-3	టిల్లు స్క్వేర్ (తెలుగు) – 10.30, 1.30, 7.40, 10.40, భరత నాట్యం (తెలుగు) – 4.55
స్క్రీన్ -4	క్రూ (తెలుగు) – 10.30, 1.20, 7.35, ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు) – 4.10, భరత నాట్యం (తెలుగు) – 10.25
దేవి	టిల్లు స్క్వేర్ (తెలుగు)
నటరాజ్	భరత నాట్యం (తెలుగు)
లలితామహల్	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు)
విజయ్	రజాకార్ (తెలుగు)

బీజేపీది ప్రజా వ్యతిరేక పాలన



ఆర్మూర్: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన చేస్తోందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు కోరారు. పట్టణంలోని ఐఎఫ్‌టీయూ కా ర్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభు త్వం రైతులు, కార్మికులు, విద్యార్థులు, యువజనుల అభివృద్ధిని అడ్డుకొనే చట్టాలు చేస్తోందని ఆరోపించారు.నాయకులు సూర్య శివాజీ,లక్ష్మి, భాను చందర్, పద్మ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఎంపీకి కృతజ్ఞతలు



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకుడు సంతోష్ శుక్రవారం ఎంపీ అర్వింద్ ధర్మపురిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సంతోష్‌ను ఇటీవల బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించడంతో ఆయన ఎంపీ అర్వింద్‌కు, పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

12న జిల్లా కబడ్డీ సంఘం సమావేశం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని డీఎస్ఏ స్విమ్మింగ్ పూల్ ఆవరణలో ఈనెల 12న ఉదయం జిల్లా కబడ్డీ సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ సంఘం కార్యదర్శి అంద్యాల లింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కార్యవర్గ సమావేశంలో సర్వసభ్య సమావేశం, నూతన కార్యవర్గ ఎన్నికల తేదీని నిర్ణయించబడుతుందన్నారు. సమావేశానికి పాలకవర్గ, కార్యవర్గ సభ్యులందరూ హాజరుకావలని ఆయన కోరారు.

నియామకం



డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన అట్టోలి సంజీవ్ బీజేపీ జిల్లా కార్యదర్శిగా నియామకం అయ్యారు. ఈమేర కు పార్టీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ శుక్రవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, మండల అధ్యక్షులు సురేందర్ ఉన్నారు.